

చికెన్ కబాబ్‌లు

# ప్యారడైజ్‌లో మజేదార్ కబాబ్ ఫెస్టివల్

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ : హైదరాబాద్ బిర్యానీ అంటే ముందుగా చెప్పేది ప్యారడైజ్. నగరానికి వచ్చిన సెలబ్రిటీలు మాత్రమే కాదు.. సామాన్యులు సైతం ప్యారడైజ్‌లో బిర్యానీ తినాలని ఉవ్విళ్లూరుతుంటారు. ఇప్పుడు బిర్యానీతో పాటుగా హైదరాబాద్‌కే తలమానికమైన కబాబ్‌లని కూడా అందించటానికి ప్యారడైజ్ సంస్థ మజేదార్ కబాబ్ ఫెస్టివల్‌ని నిర్వహిస్తుంది. 45 రోజుల పాటు జరిగే ఈ ఫెస్టివల్, నిర్వహించనున్నట్లు సంస్థ సీఈఓ సమీ ర్ బాసిన్ తెలిపారు. 25 రకాల కబాబ్‌లని నగరవాసులకి అందించబోతున్నామని, ఐదు శాఖాహార, 20 మాంసాహార వంటకాల కబాబ్‌లు వీటిలో ఉంటాయని చెప్పారు. ఈ కబాబ్‌లలో తాలి హుయ్ మచిలి, తుల్సి ముర్గ్, మటన్ కీ సూలె, ముర్గ్ పెషావరి,



ఫెస్టివల్‌లో సమీర్‌బాసిన్

ష మ్మీ కబాబ్, తందూరీ జింగా.. ఇలా ప్రత్యేకంగా కబాబ్‌లని కరన్ ఫూల్, కాశ్ కీ పట్టి, పాన్ కీ జాడ్ లాంటి వన మూలికలు జోడించి తయారు చేస్తుంటామన్నారు. నగరంలోని ఏడు రెస్టారెంట్‌లతో పాటుగా టేక్‌వేలలో కూడా ఈ కబాబ్‌లు అందించబోతున్నామన్నారు. త్వరలోనే హిమాయత్ నగర్‌లో ప్యారడైజ్ హోటల్‌ని ప్రారంభించబోతున్నామని. ఈ ఆర్థిక సంవత్సరంలో చెన్నైలో కూడా రెస్టారెంట్‌ని ప్రారంభించబోతున్నామన్నారు.